నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబ్‌నగర్ నారాయణపేట

శనివారం 18 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 18, 2023

MAHABUBNAGAR
NARAYANPET

పేజీలు : 12
PAGES




నాగర్‌కర్నూల్‌లో సిద్ధమవుతున్న సభావేదిక



# రేపే దళపతి రాక

- నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గులాబీ బాస్ కేసీఆర్ పర్యటన
- మధ్యాహ్నం అలంపూర్, కొల్లాపూర్, సాయంత్రం నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో..
- నాలుగు చోట్ల ప్రజా ఆశీర్వాద సభలు
- జన సునామీని తలపించేలా మీటింగ్‌లు
- ఏర్పాట్లలో నిమగ్నమైన అభ్యర్థులు, పార్టీ శ్రేణులు
- 22న మహబూబ్‌నగర్‌కు ప్రగతి ప్రదాత

5

గులాబీ దళపతి రాకతో ఉమ్మడి జిల్లా పరవశించనున్నది. నాగర్‌కర్నూల్, జోగుళాంబ గద్వాల జిల్లాలో ఆదివారం ప్రగతి ప్రదాత, సీఎం కేసీఆర్ పర్యటించనున్నారు. మధ్యాహ్నం అలంపూర్, కొల్లాపూర్, సాయంత్రం నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలకు హాజరుకానున్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపునకు నిర్వహించనున్న ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొననున్నారు. అధినాయకుడికి జేజేలు పలికేందుకు శ్రేణులు సన్నద్ధమవగా.. లక్షల సంఖ్యలో జనసమీకరణ, ఏర్పాట్లలో అభ్యర్థులు, నాయకులు నిమగ్నమయ్యారు. జననేతకు నీరాజనం పలికేందుకుగానూ జన సునామీని నాలుగు సెగ్మెంట్లకు తీసుకురానున్నారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, జైపాల్ యాదవ్ అన్నీ తామై వ్యవహరిస్తున్నారు. పోలింగ్‌కు ఇంకా 12 రోజుల సమయం మాత్రమే ఉండడంతో కనీవినీ ఎరుగని రీతిలో పర్యటనను సక్సెస్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. కాగా 22న పాలమూరుకు సీఎం కేసీఆర్ రానున్నారు. అన్ని పార్టీల ముఖ్య నాయకుల పర్యటనతో రాజకీయం వేడెక్కింది. ఈ తరుణంలో ముఖ్యమంత్రి పర్యటన ప్రాధాన్యతను సంతరించుకున్నది.

*- మహబూబ్‌నగర్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతున్న మహిళలతో మంత్రి పట్నం

## యువకులు కష్టపడి పనిచేయాలి

- బీఆర్‌ఎస్‌కు భారీ మెజార్టీ కట్టబెట్టాలి
- కోస్గికి కొత్తందాలు తీసుకొచ్చిన ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి
- భూగర్భ, గనుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి
- కారెక్కిన వంద మంది కాంగ్రెస్, బీజేపీ నేతలు

12

## నేడే అలంకారోత్సవం

- కొనసాగుతున్న కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు
- భక్తుల రాకతో పులకించిన కాంచనగుహ
- పట్టువస్త్రాలు సిద్ధం చేసిన చేనేతలు
- ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న ఆభరణాల ఊరేగింపు

వివరాలు 12లో..





నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలో సభ నిర్వహణకు కొనసాగుతున్న ఏర్పాట్లు

## ఆదరిస్తే అభివృద్ధి చేస్తా..

- అన్ని వర్గాల ప్రజల కష్టాలను తీర్చిన బీఆర్‌ఎస్
- మిషన్ భగీరథ ద్వారా ఇంటి వద్దకే స్వచ్ఛమైన తాగునీరు
- కారు గుర్తుకు మద్దతు ఇచ్చి సహకరించాలి
- కాంగ్రెస్‌కు పొరపాటున ఓటేస్తే సమస్యలన్నీ మన వెంటే..
- ఓట్లడిగేందుకు వచ్చే 'హస్తం' నేతలను ఎక్కడికక్కడ నిలదీయాలి
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- మంత్రికి బ్రహ్మరథం

వివరాలు 12లో..

కొన్ని రోజుల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఆదరిస్తే ఇప్పుడు ఉన్న దానికంటే రెట్టింపు అభివృద్ధి చేస్తానని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం, రూరల్ మండలంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల కష్టాలు తీర్చిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. గతంలో ఉన్న తాగునీటి కష్టాలను గుర్తు తెచ్చుకుంటే.. ఎవరికి ఓటేయాలో స్పష్టత వస్తుందన్నారు. ఒకవేళ పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే సమస్యలన్నీ మన వెంటే ఉంటాయన్నారు. గ్రామాల్లోకి వచ్చే హస్తం పార్టీ నేతలతో ఏం అభివృద్ధి చేసి ఓట్లడిగేందుకు వస్తున్నారో నిలదీయాలని సూచించారు. రూ.కోట్ల అభివృద్ధి పనులు, రహదారులు, కంపెనీల రాకతో మహబూబ్‌నగర్ జిల్లా రూపురేఖలు మార్చామన్నారు. పాలమూరు ఎత్తిపోతల ద్వారా కరివెన, ఉదండాపూర్ రిజర్వాయర్ల నుంచి చెరువులు, కుంటలు నింపి ప్రతి ఎకరాకూ సాగునీరందిస్తామన్నారు. నిరంతరం అభివృద్ధికి పాటుపడుతున్న బీఆర్‌ఎస్‌కు ఓటేయాలని కోరారు.

*- మహబూబ్‌నగర్ టౌన్/పాలమూరు, నవంబర్ 17*





మహబూబ్‌నగర్ రూరల్ మండలంలో ప్రచారానికి భారీగా హాజరైన ప్రజలు, చిన్నారులతో కలిసి ఫుట్‌బాల్ ఆడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్